## విద్యార్థి స్థాయి నుంచే అంతరిక్షంపై అవగాహన

2లో




# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 03 డిసెంబరు, 2025 | పేజీలు : 06


# సజావుగా నామినేషన్ల ప్రక్రియ

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం / జనగామ:** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. జనగామ నియోజకవర్గంలోని పలు మండలాల్లో నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో ముగియనుండగా జనగామ మండలంలోని వడ్లకొండ, నర్మెట మండలంలోని మండల కేంద్రం, తరిగొప్పులలోని పోతారం గ్రామల్లో పరిశీలించి నామినేషన్ల సందర్భంగా పాటిస్తున్న నియమాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వయిస్తున్న అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. నామినేషన్ పత్రాల పరిశీలనలో ఏఏ నియమాలు పాటిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పత్రాల పరిశీలన వేగంగా జరగాలన, హెల్ప్ డెస్క్‌లో తగు సిబ్బందని ఏర్పాటు చేసుకోవాలనానరు. అభ్యర్థులకు ఉండే సలహాలను నివృత్తి చేసి నామినేషన్లు వేసేందుకు వారికి సహకరించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందిగా నిర్వయించాలని, ఎన్నికల గట్టంలో నామినేషన్ల ప్రక్రియ మొదటి గట్టమనే విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు. చివరి రోజు ఎక్కువ మంది నామినేషన్లు వేసే అవకాశాలు ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. ఐదు గంటల వరకు వచ్చే వారికే అనుమతి ఇచ్చి గేట్లు మూసి వేయాలన్నారు. అధికారులు మరింత సమర్ధవంతంగా పనిచేయాలని, నామినేషన్ల ప్రక్రియను నిర్వహించేందుకు మాస్టర్ ట్రైనర్‌లు సైతం అందుబాటులో ఉండాలన్నారు. చివరి సమయంలో ఏదైనా పొరబాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుదని అభ్యర్థులు ముందు జాగ్రత్తగా అన్ని సరిగ్గా చెక్ చేసుకోవాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉన్నా వాటిన నివృత్తి చేయడం జరుగుతుందన్నారు.

**గ్రామ శ్రేయస్సు, స్థితిస్థాపక కార్యక్రమం అమలుకు జిల్లా ఎంపిక**

గ్రామ శ్రేయస్సు, స్థితి స్థాపక కార్యక్రమాల అమలుకు జనగామ జిల్లా ఎంపికైందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. దీని ద్వారా గ్రామాల్లో ఉపాధి పెంపు, మహిళలు, యువత రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. మంగళవారం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ జీవనోపాధి మెరుగుపరిచి మహిళలను, యువతను రైతులన మరింత సంపన్నంగా స్థితిస్థాపకంగా మార్చేందుకు కేంద్ర



ప్రభుత్వం 2025 బడ్జెడ్‌లో ప్రకటించి జిల్లాను ఎంపిక చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామీణ శ్రామిక శక్తికి కొత్త నైపుణ్యాలను అందించడం, ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం, వ్యవసాయం, తర గ్రామీణ సంస్థలను మెరుగు పరచడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. మున్ముందు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు లేకుండా గ్రామాల్లో తగినంత అవకాశాలను సృష్టించే కార్యక్రమంలో గ్రామీణ మహిళలు, రైతులు, యువత, భూమిలేనిఇ కుటుంబాల లబ్ధి పొందనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# జిల్లాలో జోరుగా బెల్టుషాపుల దందా?

### ఎన్నికల కోడ్ ఉన్నట్లా లేనట్టా...

### పట్టించుకోని సంబంధిత అధికారులు



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లాలో జోరుగా బెల్టుషాపుల దందా పాత వైన్‌షాపులు పోయాయి కొత్త వైన్ షాపులు వచ్చాయి అయినా దాదాపు పాత యజమానే ఉన్నారు. అందువల్లనే బెల్టుషాపుల దందా మాత్రం ఆగడం లేదు. గ్రామాలలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి బెల్టుషాపులు మాత్రం సజావుగా సాగుతున్నాయని గ్రామాలలో నివసిస్తున్న మహిళలు అంటున్నారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు పుట్టుకు వస్తున్నాయని ఈ బెల్టుషాపులపై సంబంధిత అధికారులు చొరవ తీసుకోకపోవడం వలన వీధికి రెండు మూడు బెల్టుషాపులు దర్శనమిస్తున్నాయి. వైన్‌షాపులో యజమానులు బెల్టుషాపులకు మద్యం ఇవ్వాలంటే బాటిల్‌కు పది రూపాయల నుండి 20 వరకు రెట్టింపు ధరతో అమ్మడం వలన ఎక్కువగా వైన్‌షాపు యజమానులు బెల్టుషాపులకే సప్లయి చేస్తారని మహిళలు అంటున్నారు. ఈ మద్యం తాగుతున్న మందుబాబులు కుటుంబాలకు దూరమై మద్యానికి బానిసై యుక్త వయసులోనే మృతి చెందడం వలన వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇలా దళితులకు సంబంధించిన అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన గ్రామాల్లో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి బెల్టుషాపుల వద్దనే కల్తీ మద్యం తయారైతున్నట్లు అందువల్లనే కల్తీ మద్యాన్ని సేవించిన యువకులు మృతి చెందుతున్నారని మహిళలు అంటున్నారు. ఇప్పటికైనా ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి అలాగే గ్రామాల్లో వీధికి రెండు మూడు బెల్టుషాపులు ఉండడం వలన గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామంలో మహిళలు అంటున్నారు.

**బెల్టుషాపులపై చర్యలేవి?**

సిపిఐ కార్యదర్శి జంపాల రవీందర్ జిల్లాలో వైన్‌షాపులు పాతవి మూసారు. నూతనంగా వైన్‌షాపులను ప్రారంభిచారు. అయినప్పటికి గ్రామాలలో బెల్టుషాపుల దందా జోరుగా సాగుతుంది. మద్యానికి యువత బానిసై పెడదారి పడుతూ మద్యం మత్తులో కుటుంబ కలహాలు, గొడవలు మద్యానికి బానిసై తరువాయి 2లో





# భారీ ర్యాలీలతో నామినేషన్‌లు

* కంటతడి పెట్టుకున్న నాగుల స్రవంతి ప్రశాంత్
* ఎల్లుపల్లిలో కొనసాగుతున్న నామినేషన్లు

ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్ః పంచాయతీ ఎన్నికల రెండవ విడత చివరి రోజు మంగళవారం భారీ ర్యాలీలతో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని 12 గ్రామాలకు పంచాయతీ ఎన్నికలు జరుగుండగా చివరి రోజు ఎట్టకేలకు బక్రిచెప్యాల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా ముగ్గురు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు సమాచారం. అలాగే పాండవపురంలో సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్‌లు దాఖలు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా నాగుల స్రవంతి ప్రశాంత్,బొల్గం రేణుక రవీందర్‌గౌడ్‌లు,మిట్టపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్(తిరుపతి),సిద్దిరబోయిన శ్రీనివాస్(ఎస్ఎం)లు భారీ ర్యాలీలతో నామినేషన్‌లు దాఖలు చేశారు. ఎల్లుపల్లిలో బాలక్రిష్ణారెడ్డి,నాంచార్‌పల్లిలో దొమకొండ శ్రీనివాస్,పురుమాండ్ల నర్సింహారెడ్డి,మందపల్లిలో పన్యాల అర్చన,కొమ్ము మమత,తడ్కపల్లిలో అంబటి బాస్కర్‌గౌడ్,మహేశ్ గౌడ్,తొడంగుల వెంకటేశ్,సునీతలు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు. ఎన్సాన్‌పల్లిలో సర్పంచ్ అభ్యర్థి నాగుల స్రవంతి భర్త ప్రశాంత్ మాట్లాడుతూ గతంలో సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోయానని ఈసారి గ్రామ ప్రజలు దీవించాలని కోరుతూ భావోద్వేగానికి లోనై కంటతడి పెటుకున్నాడు. ఈ రోజు పోన్నాల 2, నాంచార్‌పల్లి 3, కిష్టసాగర్ 4,మిట్టపల్లి 7,మందపల్లి 4,పాండవపురం 1,తడ్కపల్లి 6, ఎన్సాన్‌పల్లి 3,బూర్గుపల్లి10 సర్పంచ్ నామినేషన్‌లు దాఖలు కాగా ఎల్లుపల్లి క్లస్టర్‌లో రాత్రి 8 గంటలు దాటినా నామినేషన్ల ప్రక్రియ కొనసాగడంతో అధికారులు పూర్తి సమాచారం అందించలేకపోయారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి

# ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బెంగుళూరుకు చెందిన ప్రముఖ మోటివేటర్ దేవేంద్ర ఎస్ఎస్ అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీనలంద పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మెమొరీ మోటివేషన్, లైఫ్ స్కిల్స్, ప్రోగ్రామ్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటీవేటర్ దేవేంద్ర ఎస్ఎస్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. మంచి వేషధారణ, ఆహార అలవాట్లు, నాయకత్వ లక్షణాలు, ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించడం, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువుతో పాటు లైఫ్ స్కిల్స్ కూడా ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ఎస్సీ శివ కోటేశ్వర్‌రావు, అకాడమిక్ డీన్ యాకన్న, ఇన్‌చార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కో ఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్‌చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్వేతారెడ్డి, పదవ తరగతి ఇన్‌చార్జ్ రాము, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి బి.నందనాదేవితో కలిసి డాక్టర్ సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. హైరిస్క్ ఉంటే గుర్తించి తగిన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సహజ ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రసవాల సంఖ్య పెంచేలా, మాతాశిశు మరణాలు తగ్గించేలా ఆశా కార్యకర్తలు కృషి చేస్తున్నారని అన్నారు. టీబీ నిర్మూలన, టీకాల వితరణ, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నియంత్రణ, మాతా శిశు సంరక్షణ తదితరాలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఆశా కార్యకర్తలే నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కూచన మానస, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని వెల్ది గ్రామంలో ఆదర్శ పాఠశాలలో క్రీడా విద్యలో వృత్తి నైపుణ్య ఉపాధ్యాయునిగా పనిచేసిన సానబోయిన వాసుదేవ్ గత నెల 17న జరిగిన బదిలీలలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం ఆదర్శ పాఠశాలకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం వెల్ది ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం వాసుదేవ్‌ను ఘనంగా సన్మానించి, మెమొంటోను బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, శ్రీధర్, రాజు, రవి, శ్రీను, మోహన్‌రావు, జయశ్రీ, సౌజన్య, ప్రియ, వినీల, విజయ, షహన, లలిత, మాలతి, శశికుమారి, సురేఖ, వసంత, మాధురి, రామకృష్ణ, స్వామి, రేణుక, రాజయ్య, బాలరాజు, వెనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే తక్షణ కర్తవ్యంగా పని చేస్తా

### 11వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి కళ్లెం రవి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని 11వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్న కళ్లెం రవి అన్నారు మంగళవారం మండలంలోని పసర గ్రామంలో మీడియాతో రవి మాట్లాడారు ప్రధానగా నా వృత్తి పాత్రికేయుడు అయినందున ప్రతి సమస్య పరిష్కారానికి గ్రామ పంచాయతీ కార్యలయం నుండి మొదలు కొని జిల్లా కలెక్టర్ కార్యలయం వరకు అదే రోజు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయగలనని అన్నారు గతంలో గ్రామంలో సుమారు20మందికి పెన్షన్ సోకర్యం కూడా కల్పించడం జరిగింది అన్నారు వార్డులో ఎక్కడ సమస్య తలెత్తిన క్షణాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగలనని పరిష్కారానికి చిత్త శుద్ధితో పని చెయగలనని అన్నారు డ్రైనేజీ డ్రింకింగ్ వాటర్ రోడ్లు పెన్షన్లు ఆరోగ్యం ఒకటి కాదు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం తనకున్న నెట్వర్క్ తో సమస్య పరిష్కారానికి హితోదికంగా సహకనిస్తానని అన్నారు ఒక్కసారి తనకు ఇండిపెండెంట్ గా వార్డు సభ్యుడిగా పోటి చేసినందున నా 11వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్యలైనా ప్రభుత్వ పరంగా పరిష్కారం దిశగా ఒక విలేకరిగా నిత్యం మీకు అందుబాటులో ఉండి సమస్యలను అడిగి తెలుసు కుంటూ వాటి పరిష్కారమే నా ముందున్న కర్తవ్యంగా భావిస్తానని అన్నారు నన్ను గెలిపించి నా సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

## నాజీ తండా కాంగ్రెస్ అభ్యర్థిగా భూక్య బుజ్జి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడి నర్సంపేట అబ్జర్వర్లు సాంబయ్య, ఓర్సు తిరుపతిల ఆధ్వర్యంలో నాజీ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా బుజ్జి పేరును కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి స్థాయి నుంచే అంతరిక్షంపై అవగాహన

### తొర్రూరు డిఎస్‌పి కృష్ణకిశోర్



**ప్రజాపక్షం/ తొర్రూరు :** విద్యార్థి స్థాయి నుంచే అంతరిక్షంపై అవగాహన కల్పించడం అభినందనీయమని తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని బీరప్పనగర్‌లోని శ్రీనలంద పాఠశాల విద్యార్థులకు డీఎస్పీ కె.కృష్ణకిశోర్, తొర్రూరు సీఐ టి.గణేశ్ నాసా కిట్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసా ప్రాజెక్టులో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి స్థాయి నుంచే అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచంలో టెక్నాలజీ ఎలా వేగంగా అభివృద్ధి చెందుతుందో, విద్యార్థులు దానిని ఎలా అనుసరించి అభివృద్ధి చెందాలో గమనించాల్సిన అంశాలను వివరించారు. భూమి నివాసయోగ్యం కాని సమయంలో అంతరిక్షం అనేది ప్రత్యామ్నాయంగా ఉంటుందని, ఆమోదయోగ్యమైన వాతావరణం, పరిసరాలపై అవగాహన కలిగి ఉన్నందున విద్యార్థులను అభినందించారు. అనంతరం నాసా వారు అందించిన టీ షర్టు, పెన్స్, నోట్ పుస్తకాలను అందజేసి వారిని ఉత్సాహపర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ఏసీ శివ కోటేశ్వర్‌రావు, అకాడమిక్ డీన్ యాకన్న, సి ఇన్‌చార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కో ఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్‌చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్వేతారెడ్డి, నాసా ఇన్‌చార్జీలు రాము, సురేశ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వెల్దిగ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి గత కొం తకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతిచెందగా సమాచారం తెలుసుకున్న స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా.టి రాజయ్య గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి వై కుమార్‌గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నాయకులు మల్లారెడ్డి, కిరణ్, హరీష్‌గౌడ్, తదితరులున్నారు.

## పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఎన్నికలు సజావుగా జరిగేలా అఖిలపక్షాలు, ప్రజలు సహకరించాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మం గళవారం మండల కేంద్రం లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఎట్టి పరిస్థితులలోను బెల్ట్ షాపులలో మద్యం విక్రయించరాదని, అక్రమంగా మద్యం నిల్వ చేయరాదని ఆయన తెలిపారు. అదేవిధంగా సోషల్‌మీడియాలో ఎలాంటి వివాదాస్పద రెచ్చగొట్టే పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆయన తెలియజేశారు.

## గ్రామ పాలన అధికారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి మండల గ్రామ పాలన అధికారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని తహశిల్దార్ సరస్వతి సమక్షంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా బోయిని రాజయ్య (జీపీవో) మల్లంపల్లి ప్రధాన కార్యదర్శిగా పెండ్లి రేణుక (జీపీవో) పాలకుర్తి ఉపాధ్యక్షునిగా తాటికాయల రాజయ్య (జీపీవో) వల్మిడి కోశాధికారిగా ముప్పిడి కర్ణాకర్ (జీపీవో) మంచుప్పుల కార్యదర్గ సభ్యులుగా శ్రావణి ముదేశ్, రాజు, జ్యోతి, రాము, సువర్ణ, శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## జిల్లాలో జోరుగా బెల్టుషాపుల దందా?

(మొదటి పేజీ తరువాయి)

యువత యుక్త వయసులోనే మృతి చెందుతున్నారు. వారి కుటుంబాలు కూడా వీధిన పడుతున్నాయి. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి విచ్చలవిడిగా బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతుంది. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

**మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం**
**ములుగు ఎక్సైజ్ సిఐ**

గ్రామాలలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి బెల్టుషాపులు ఉండి అందులో మద్యం బాటిళ్లు అమ్ముతున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# నామినేషన్ పత్రాలను 'టి పోల్'లో నమోదు చేయాలి

## కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట:** 2వ సాధరణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 ప్రక్రియలో భాగంగా మంగళవారం చిన్నకోడూరు మండలం రామంచ క్లస్టర్, నారాయణరావుపేట మండలం మల్యాల క్లస్టర్,సిద్దిపేటరూరల్ మండలం పుల్లూరు, మాచాపూర్ క్లస్టర్లలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికలఅధికారి కలెక్టర్ హైమావతి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.రామంచక్లస్టర్‌లో రామంచ, గంగాపూర్, నారాయణరావుపేట మం దలం మల్యాల క్లస్టర్‌లోమల్యాల, గుర్రాలగొంది, సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు, పెద్దలింగారెడ్డిపల్లి, బంజర్‌పల్లి, మాచాపూర్ క్లస్టర్‌లో మాచాపూర్, చింతమడక, సీతారాంపల్లి గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత అధికారులు నామినేషన్ల స్వీకరణపై కలెక్టర్‌కు వివరించారు. చివరిరోజు సాయంత్రం 5 గంటల వరకు ఎంతవరకు మంది నామినేషన్ అభ్యర్థులు ఉంటే వారిని మాత్రమే అనుమతించాలని, 5 తర్వాత వచ్చిన వారిని అనుమతించవద్దని ఆర్ఓలకు కలెక్టర్ సూచించారు. సాయంత్రం 5గంటల తర్వాత మాచాపూర్ క్లస్టర్‌లో ఎక్కువ మంది అభ్యర్థులు క్యూలైన్లో చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లస్టర్‌లో రెండు కౌంటర్లు పెట్టి నామినేషన్ పత్రాలు తీసుకోవాలని ఆర్ఓలను ఆదేశించారు. అన్ని నామినేషన్ పత్రాలను టిపోల్‌లో అప్ లోడ్ చేసిన తర్వాత వెళ్లాలని సూచించారు.

# లోడ్‌కు సరిపడేలా అన్నీ సత్వర చర్యలు

## ఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి

**ప్రజాపక్షం/జనగామ :** రాబోయే వేసవిలో లోడ్‌కు సరిపడేలా 100 నుండి 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు చేసే విధంగా చూడాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ, ఐఏఎస్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని వడ్లకొండ 220/132 కేవీ సబ్‌స్టేషన్‌ను వరుణ్‌రెడ్డి సందర్శించి అక్కడ కొత్తగా అవసరమైన ఫీడర్ల కొరకు ప్రతిపాధనలు పంపాలన్నారు. అనంతరం నూతనంగా నిర్మించే సూపరిండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. తదనంతరం 33/11 కేవీ పెంబర్తి గేట్‌వే సబ్ స్టేషన్‌ను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓఎం సిబ్బందితో సమావేశమై విద్యుత్ సరఫరా నాణ్యత, ఫీల్డ్ సమస్యలు, భద్రతా చర్యలు, తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ఫీల్డ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు.సమిష్టి కృషితోనే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్‌రెడ్డి, డీఈలు లక్ష్మి నారాయణరెడ్డి, గణేష్, విజయ్‌కుమార్, సారయ్య, అధికారులు స్వామిరెడ్డి, వెంకటేశ్వర్లు, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణం

**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మారం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పురోహితులు రవీందర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ క్రతువు కన్నుల పండువగా సాగింది. అంతకు ముందు స్వామివారి తలంబ్రాలు మంగళ వాయిద్యాలతో గ్రా మం నుంచి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి వా రి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం వెం కటేశ్వర స్వామి వారు గుట్టపై నుండి కళ్యాణ మంటపానికి మంగళ వాయిద్యాలు, మేల తా ళాలతో కళ్యాణ మండపానికి చేరుకున్నారు స్వా మివారి కల్యాణాన్ని గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలు గా వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉ త్సవ కమిటీ సభ్యులు, అర్చకులు దివాకరాచార్యులు, నవీనాచార్యులు, సత్యనారాయణ, భ క్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన రెండవ విడత నామినేషన్ల స్వీకరణ



**ప్రజాపక్షం/తొర్రూరు :** రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ మంగళవారంతో ముగిసింది. మండలంలోని చింతలపల్లి, మాటేడు, హరిపిరాల, వెంకటాపురం, అమ్మాపురం, వెలికట్ల, చెర్లపాలెం, గుర్తూరు, మడిపల్లి, నాంచారిమడూరు గ్రామాల్లో అధికారులు నామినేషన్లను స్వీకరించారు. చివరి రోజు 31 గ్రామ సర్పంచ్ స్థానాలకు, 276 వార్డు సభ్యుల స్థానాలకు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. ఉదయం పది గంటల ముప్పై నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు సమర్పించారు. డిసెంబర్ 3న నామినేష్ల పరిశీలన ఉంటుంది. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుంది. డిసెంబర్ 6న పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. డిసెంబర్ 14న ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుందని, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు, వార్డు సభ్యులు, సర్పంచ్ ఫలితాలు వెల్లడిస్తామని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. చివరి రోజు నామినేషన్ కేంద్రాలకు ఆయా పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో నామినేషన్ వేసేందుకు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

# రైతులకు ఇబ్బందులు కలగొద్దు

## రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**ప్రజాపక్షం/ కాటారం;**రైతులకు ఇద్దందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు.మంగళవారం మండలంలోని కొత్తపల్లి,చింతకాని,రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి తెలుసుకున్నారు.రైతులకు ఇబ్బందులు మైనా ఉన్నాయా ,సదుపాయాలు,తూకం,తేమ,కొలిచే పరికరాలపై ధాన్యం ఇనిలువ సదుపాయాలను పరిశీలించారు.అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగ వ్యవహరించాలని అన్నారు.రైతులకు చెల్లింపులు సకాలంలో జరగాలని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లాపౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్,తహసీల్దార్ నాగరాజు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ తూము సులోచనకు శ్రద్ధాంజలి



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ తూము సులోచన గత శనివారం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో అనారోగ్య కారణంగా మృతి చెందారు. సోమవారం హన్మకొండలోని పద్మాక్షి గుట్ట వద్ద అంత్యక్రియలు నిర్వహించబడినాయి. ఆమె స్మారకార్థం కేయూ జువాలజీ విభాగంలో మంగళవారం 11 గంటలకు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తూము సులోచన గారు పింగళి కాలేజీలో 10 సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఆపై యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ జువాలజీ విభాగంలో 5 సంవత్సరాలు, తరువాత కాకతీయ యూనివర్సిటీ జువాలజీ విభాగంలో 1983 నుండి 2006 వరకు 23 సంవత్సరాలు ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సేవలు, శాస్త్రబోధనలో చూపిన నిబద్ధతను విభాగ ఆచార్యులు స్మరించుకున్నారు.శ్రద్ధాంజలి కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ వై. వెంకయ్య, విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ జి. సమిత, ప్రో. మామిడాల ఇస్తారి, ప్రొఫెసర్ ఈసం నారాయణ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ వెంకయ్య సులోచన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలపాటు మౌనం పాటిస్తూ ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు.తూము సులోచన విద్యా సేవలను స్మరిస్తూ అందరూ ఆమె కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థిగా శ్రీలేఖ సతీష్‌రావు నామినేషన్

**ప్రజాపక్షం/టేకుమట్ల :** తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయితీ సాధరణ ఎన్నికలు 2025 రెండోవిడత ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 14న నిర్వహించే ఎన్నికలకు మండంలంలోని పెద్దంపల్లి సర్పంచ్ అభ్యర్థి వ్యాసనవేని శ్రీలేఖ సతీష్ రావు మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రంలో నామినేషన్ దఖాలు చేశారు.వారు మాట్లాడుతూ పెద్దంపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి దిశగా తీసుకవెళ్లడమే తమ ధ్యేయం అని వారు తెలిపారు. నామినేషన్ వేసేందుకు గ్రామం నుండి వందలది మంది గ్రామ ప్రజలు తరలివెళ్లారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక ప్రచారం..

ప్రజాపక్షం/ఖానాపూర్ :నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోనిఎంపిడిఒకార్యాలయంలో బేటి బచావో బేటి పడావో లో భాగంగా మంగళవారం బాల్య వివాహాల నిర్మూలనకు మండల అధికార బృందం ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని అన్నారు.బాల్య వివాహాలను అరికటడంలో అంగన్వాడీలు ముఖ్య పాత్ర వహించాలని సూచించారు.బాలికలకు 18ఏళ్లు,అబ్బాయిలకు 21 ఏళ్లు నిండక ముందు చేసే వివాహాల వల్ల తలెత్తే సమస్యలను ప్రజలకు వివరించాలని అన్నారు.సమాచారం అందించే వ్యక్తుల వి వ రాలు గోప్యంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత, ఎంపిడిఒరమాకాంత్,సీడీపీవో సరిత, మిషన్ శక్తి సవిత,తదితరులు ఉన్నారు.

# సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగాఉప్పలయ్య, రమేష్



**ప్రజాపక్షం/హనుమకొండ :** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు హనుమకొండ రెండవ జిల్లా మహాసభలు మంగళ వారం పిఆర్ రెడ్డి భవనం వడ్డేపల్లి లో ముగిశాయి.ఈ సందర్భంగా రాబోవు మూడు సంవత్సరాల కాలానికి నూతన నాయకత్వాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.అధ్యక్షులుగా టి ఉప్పలయ్య, జిల్లా కార్యదర్శిగా రాగుల రమేష్, కోశాధికారిగా బొట్ల చక్రపాణి, ఉపాధ్యక్షులుగా గాదె ప్రభాకర్ రెడ్డి,మెట్టు రవి,పుల్ల అశోక్,సంఘాల మొగిలి,పెండ్యాల రవి,జే. సుధాకర్.సహాయ కార్యదర్శులుగా బొల్లారపు సంపత్,కలకోట్ల జోష్ణ.,సుంచు రాజేశ్వరి,డి భాను నాయక్,ఎన్.రజిత,బి.మహేష్,ఎన్ శ్రీనివాస్, కోఆప్షన్ ఆఫీస్ బేరర్స్ గా 28 మందినీ జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.త్వరితగతిన కాజీపేటలోని కోచ్ ఫ్యాక్టరీని పూర్తి చేసి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వరంగల్ టు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారీడార్ ను ఏర్పాటు చేస్తామన్న పాలకవర్గాలు అందుకు అనుగుణమైన చర్యలు తీసుకొని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని,మహాసభలో తీర్మానం చేశారు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 73 షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను వెంటనే విడుదల చేయాలని,శ్రామిక మహిళలపై వేధింపులను అరికట్టాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,అసంఘటిత రంగంలో ఉన్న హమాలీలు, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వీటి సాధనకై భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని మహాసభలో తీర్మానాలు చేశారు.

# ఉత్తమ సేవా,ప్రతిభ అవార్డుల దరఖాస్తుల స్వీకరణ రద్దు

## జిల్లా ఇంచార్జి మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా (ఇంచార్జ్) మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, పెలిసిటీషన్ 2025 క్రిస్మస్ వేడుకల కోసం ప్రెస్ నోట్ జారీ చేయడం తక్షణమే నిలిపివేయబడుతుందని, అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత తదుపరి సూచనలు జారీ చేయబడతాయి అని మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ తెలియచేసినందున ఈ రోజు అనగా తేది.02.12.2025 న ప్రచురితమైన ఫెలిసిటేషన్ 2025 క్రిస్మస్ వేడుకల అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ (ఇంచార్జ్ ) అధికారి పి.నరేష్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు



ప్రజాపక్షం/ధర్మసాగర్ : గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మంగళవారం పరిశీలించారు. ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి, పెద్ద పెండ్యాల క్లస్టర్ల పరిధిలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. రెండో విడత నామినేషన్ల స్వీకరణలో రెండు రోజులపాటు, ఈరోజు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను జిల్లా ఎన్నికల పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో హెల్ప్ డెస్క్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.



## మున్సిపల్ కార్మికులకు అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : జిడబ్ల్యుఎంసి వరంగల్ నగరంలోని మున్సిపల్ కార్మికులకు అవగాహన సదస్సు కార్యక్రమం కార్పొరేషన్, ఆస్కి సంయుక్త ఆధ్వర్యంలో హన్మకొండ పరిధిలో చెందిన వాలంటీర్లు, సానిటరీ జవాన్‌లు, ఔత్సాహిక మహిళా సంఘ సభ్యురాలు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు తడి పొడి చెత్త సేకరణపై బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహించి ఓరియంటేషన్ అవగాహన కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ముఖ్య అతిథిగా నగర మేయర్ గుండు సుధా రాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, టిఎంసి వెంకట్ రెడ్డి, సానిటరీ సూపర్‌వైజర్లు నరేందర్, గోల్కొండ శ్రీను, సానిటరీ ఇన్స్‌పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఫొటోగ్రఫీకి దీపస్తంభం మల్లయ్య సార్

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ, కేసముద్రం ప్రాంతాల్లో అనేక మంది ఫొటోగ్రాఫర్ల జీవితాలను వెలిగించిన గురువు మల్లయ్య సార్ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. వరంగల్‌లోని వారి నివాసంలో మల్లయ్య సార్ మృతదేహానికి ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు బిర్రు వేణు, సీనియర్ ఫొటోగ్రాఫర్లు దొనికెన్న రాజేందర్, వెంకన్న, సారంగ పాణిలు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాటల్లో ఉన్న మృదుత్వం, బోధనలో ఉన్న నిజాయితీ, చూపులో ఉన్న ప్రేమ ఇప్పటికీ శిష్యుల హృదయాలను తడిపేస్తున్నాయి. పలువురు శిష్యులు కంటతడి పెట్టుకున్నారు. మల్లయ్య సార్ వెళ్ళిపోయినా ఆయన నేర్పిన విలువలు, వృత్తి పట్ల ఉన్న నిబద్ధత, శ్రమ పట్ల ఉన్న గౌరవం తరతరాలకు మార్గదర్శక దీపంగా నిలిచిపోతుందని వారు అన్నారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలకు గాను 14 సెక్టార్లలో నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. నామినేషన్ పత్రాలు సమర్పించే ముందు తప్పనిసరిగా ఒకటి కంటే రెండు సార్లు పరిశీలించి ఇవ్వాలని ఎంపిడిఓ యాసం లావణ్య సూచించారు. ఒకసారి నామినేషన్ సమర్పించిన తర్వాత ఎలాంటి దిద్దిబాట్లు చేయలేమని ఆమె స్పష్టం చేశారు. అనుమానాలు ఉంటే మరుసటి రోజు మారలా కొత్త నామినేషన్ పత్రం దాఖలు చేయవచ్చని తెలిపారు. అధికారులకు అభ్యర్థులు ఇబ్బందులు పెట్టకుండా జాగ్రత్తగా నామినేషన్లు సమర్పించాలని ఎంపిడిఓ యాసం లావణ్య కోరారు.

# సిఎం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిని చూడాలి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



ప్రజాపక్షం/నర్సంపేట : సిఎం రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిని చూడాలని, నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపైన సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో రివ్యూ చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజవర్గ రైతులకు మొంథా తుపాన్‌తో భారీగా నష్టపోయారని, వారికి నష్టపరిహారం అందించాలన్నారు. సైనిక్ స్కూల్ తోపాటు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో అన్ని మండల గురుకుల పాఠశాలకు నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలన్నారు. మెడికల్ కాలేజీ రూ.183 కోట్లతో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో శంకుస్థాపన చేయించామన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో 179 గ్రామాలలో బిటి రోడ్లు నిర్మాణం చేశామని, అమీనబాద్ గ్రామంలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీనేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్‌రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగులకు ఆన్ డ్యూటీ సౌకర్యం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఉదయం 10:00 గంటలకు హన్మకొండలో గల అంబేద్కర్ భవన్ నందు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగబోయే వేడుకలకు దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని జిల్లా దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బిల్ల మహేందర్ పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో పాల్గొనుటకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పిస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.1683 జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీవో జారీ పట్ల హర్షం ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యవర్మకు సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## కాలుష్య నివారణ ప్రతి పౌరుడి బాధ్యత

ప్రజాపక్షం/నెక్కొండ : ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న పరిశ్రమలు, వాహనాలు, ప్లాస్టిక్ వినియోగం, అరణ్యాల నరికివేత ఇవి అన్ని కలిసి మన భూమి శ్వాస తీసుకోలేని స్థితికి చేరాయి. గాలిలో విషపూరిత కణాలు పెరుగుతుండగా నీటి వనరుల రసాయనాలతో కలుషితమవుతున్నాయి. భూమిపై జీవించేవారికి ఇది ప్రమాద ఘంటిక. కాలుష్యాన్ని అరికట్టడం ప్రభుత్వాలే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని వరంగల్ జిల్లా నెక్కొండ మండల తహసీల్దారు వేముల రాజకుమార్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందంలు వేరువేరుగా జరిగిన సమావేశంలో అన్నారు. చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వాహనాలను పరిమితంగా ఉపయోగించడం, నీటి వృథాను నివారించడం ఇలాంటి చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారి తీస్తాయని, పాఠశాలలు, గ్రామాలు, పట్టణాలు పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల్లో బాధ్యత పెరుగుతుందని, కాబట్టి మనకు, మన భావి తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం కావాలంటే ఇప్పుడే చర్యలు ప్రారంభించాలని వారు అన్నారు.



## గుడిబండల్‌లో మహా అన్నదానం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ గుడిబండల్ గుడిలో మత సామరస్యంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది అయ్యప్ప భక్తులకు మాజీ డిప్యూటీ మేయర్ కాజా సిరాజ్ యుద్దీన్ మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దేవులపల్లి ప్రదీప్, రాజబోయిన అశోక్, చాగంటి రమేష్, ముద్దు ప్రేమ్ కుమార్, గోపిరెడ్డి గోపి, నవీన్, స్టాలిన్, నాగరాజ్, పద్మాకర్,సుమన్, సురేష్, గరిగే రాజేందర్, కళాబృందం జెన్ని గురుస్వామి, చైతన్య రామచందర్, కోకిల పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

ప్రజాపక్షం/ఖానాపూర్ : నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజుల ఆధ్వర్యంలో హనుమకొండలోని దొంతి నివాసంలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ వార్డు మెంబర్ జోలం రాజమ్మ, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు జితేందర్, టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దుగ్యాల రాజేశ్వరరావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ మీసం రవీందర్, సీనియర్ నాయకులు వాంకుడోత్ వెంకటేష్, గోడేటి రాంబాబు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో సత్తా చాటిన దీపిక

ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బొమ్మనేని చంద్రశేఖర్ శ్యామల దంపతుల కూతురు బొమ్మిదేని చంద్రశేఖర్ శ్యామల దంపతుల కూతురు బొమ్మనేని దీపిక రాష్ట్ర స్థాయి చెస్ పోటీలో టాప్ టెన్‌లో నిలిచి దీపిక సత్తా చాటింది. వనపర్తి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన్న దీపిక ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాప్ టెన్‌లో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆమెను పలువులు అభినందించారు. చెస్‌లో మరింత రాణించాలని ఆకాంక్షించారు.




## పచ్చని పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనం అందించే ఆస్తి

ఎంఇఒ కొర్ర సారయ్య

ప్రజాపక్షం/నర్సంపేట : పచ్చని పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనం అందించే ఆస్తి అని ఎంఇఒ కొర్ర సారయ్య అన్నారు. నర్సంపేటలోని బాలుర పాఠశాలలో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎంఇఒ కొర్ర సారయ్య హాజరై మాట్లాడారు. పర్యావరణం మన ఆస్తి అని, దానిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ వాయు కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం, నీటి వృథా వంటి పర్యావరణ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటే అలవాటు పెంపొందించుకోవాలన్నారు. అనంతరం సీడ్ బాల్స్ పంపిణీ చేసి వాటిని సమీప ప్రాంతాల్లో నాటి సంరక్షించాలని సూచించారు. చదువుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవిత డైరెక్టర్ సంతోష్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, రమేష్, రవికుమార్, గోపాల్ రావు, బుచ్చిరాములు, ఆబిదా తబస్సుం, బిక్షపతి, శైలజ, సీతారామ చారి, రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా పరిధిలో బుధవారం జరిగే డయల్ యువర్ డిఎం టిజిఆర్‌టిసి డయల్ యువర్ ఆర్‌టిసి కార్యక్రమం దిగ్విజయం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్‌టిసి డిఎం ఎం రవిచందర్ కోరారు. మధ్యాహ్నం 12గంటల నుండి 1 గంటల వరకు టిజిఆర్‌టిసి డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ములుగు జిల్లా పరిధిలోని ప్రయాణికులు 7382425150 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను టిజిఆర్‌టిసి, వరంగల్ 2 డిపో డిఎంకు సలహాలు సూచనలు సమస్యలు తెలియజేయవచ్చునన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దు :పస్రా ఎస్ఐ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా రెచగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్ హెచ్చరించారు మంగళవారం ఆయన తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో మాట్లాడారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థుల పై రెచ్చగొట్టే వ్యాఖ్యాలు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఏదైనా ఇతరుల హాని కలిగించే పోస్టులు షేర్ చేసిన నేరంగా పరిగణించి గ్రూప్ అడ్మిన్ ను కూడా బాధ్యులను చేసి కేసులు నమోదు చేస్తామన్నారు పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేయడం .రిగిందని గ్రామాల్లో ఎవరైనా గుడాంబా కాసిని బెల్ట్ షాపులు నిర్వహించిన వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని ఎన్నికల పరిశీలకులు ఫణింధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రెండవ దశ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను మంగళవారం ఎలక్షన్ అబ్జర్వర్ ఫణిందర్ రెడ్డి,ఎంపిడివో అనిత,తహసిల్దార్ విజయలక్ష్మి సందర్శించారు. నామినేషన్ ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా చూడాలన్నారు. వారి వెంట ఎంపివో సురేష్, సంబంధిత క్లస్టర్ పంచాయతీ కార్యదర్శిలు, కార్యలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల క్రీడా పోటీలలో అందరూ పాల్గొనాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నేడు జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ స్టేడియంలో జరిగే దివ్యాంగుల ఆటల పోటీలలో దివ్యాంగులందరు క్రీడా పోటీలలో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, మండల శాఖ అద్యక్షుడు పులి సోమరాములు పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా పోటీలను నిర్వహించడం జరిగుతుందన్నారు. జిల్లాకు చెందిన దివ్యాంగ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, గెలిచిన క్రీడాకారులకు 5వ తేదీన బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు.

# ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దు

### సైబర్ క్రైమ్ ఎసిపి శ్రీనివాస్




**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్‌కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలను చైతన్య పర్చటానికి సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించినటు సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ డిజిపి, టిజిసిసిబి డైరెక్టర్ షికా గోయల్ ఆధ్వర్యంలో ఫ్రాడ్ క ఫుల్‌స్టాప్ ప్రోగ్రాంలో నిర్వహించి, ఫ్రాడ్‌కా ఫుల్ స్టాప్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా క్రైమ్ ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయో వాటిని ఏవిధంగా నివారించవచ్చో ప్రజలకు వివరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, పాస్‌కార్డు నంబర్లు. మొబైల్‌కు వచ్చే ఓటిపి నెంబర్లును ఎవ్వరితో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా మెస్సేజ్, లింక్‌లు, యాప్స్, ఇన్‌స్టాల్ చేయవద్దన్నారు. పార్టుటైం ఉద్యోగాలు, అధిక లాభాలపేరుతో వచ్చే ఆన్‌లైన్ ప్రకటనలు, నమ్మి డబ్బులు చెల్లించవద్దన్నారు. వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల్లో , పబ్లిక్ వైఫై ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నెంబర్‌కు, లేదా నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ అవగాహనతో ప్రజలకు సైబర్ నేరాలపై మరింత అవగాహన కల్గించేందుకు దోహదపడుతుందని ఏసిపి శ్రీనివాస్‌లు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తతతో ఉండి సైబర్ నేరగాళ్ల వలలో పడకుండ ఉండాలన్నారు.

# సిగాచి బాధిత కుటుంబాలకు పరిహారం ఎప్పుడిస్తారు?

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో చోటు చేసుకున్న ఘోర దర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఇంకెప్పుడు రూ. కోటి పరిహార పూర్తి స్థాయిలో అందిస్తారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ప్రశ్నించారు. మంగళవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ బాదిత కుటుంబాలకు వెంటనే పరిహారం పూర్తి స్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను కోరారు. సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఆధారాలున్న ఇంత వరకు యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయలేదని మం డిపడ్డారు. యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆరు సార్లు నోటీసులు ఇచ్చినట్లు ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారన్నారు. సిగాచి ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ. కోటి పరిహారం ఇస్తామని సి.ఎం రేవంత్ రెడ్డి ఆగమేఘాల మీద ప్రకటించారన్నారు. కాని అది ప్రకటనలకే పరిమితమైందని ఏద్దేవా చేసారు. పైగా బాదిత కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసేలా అధికారుల తీరు ఉందన్నారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు డివిజన్ పరిధిలో స్థానిక పరిశీలన

### కార్పొరేటర్ కుమార్ కుమార్ యాదవ్



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంగళవారం ఉదయం పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హెచ్ ఎం డబ్ల్యూఎస్ మేనేజర్ అరుణ్ కుమార్ ఎస్ ఎస్ ఏ గోవింద్‌లతో కలసి పర్యటించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాలనీ ప్రెసిడెంట్ అంజిరెడ్డి రవి మిల్క్ అజ్మత్ అజ్జు కాలనీ వాసులు పాల్గొన్నారు. గోకుల్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేష్ ,సాయి , సంతోష్, నందు కాలనీల వాసులు పాల్గొన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. కాలనీలో యాదయ్య, ఇంటి సమీపంలో ఉన్న పెద్ద మట్టి కుప్ప వల్ల ఇబ్బందిగా ఉందని కార్పోరేటర్ కు తెలియజేయగా అందించిన కార్పోరేట్ వెంటనే జిహెచ్ ఎంసి సిబ్బందిని పురమాయించి మట్టిని తొలగింప చేయడం జరిగింది.

# విద్యార్థులకు “ మై డియర్ నేస్తం ” సినిమా

### మండల విద్యాధకారి ఎన్ శంకర్




**ప్రజాపక్షం / సదాశివపేట:** సదాశివపేట మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రోజున మహేశ్వరి సినిమా థీయేటర్ లో జిల్లా విద్యాధికారి ఎన్ శంకర్ ఆదేశానుసారం మేరకు బాలల సినిమా కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ “ మై డియర్ నేస్తం” సినిమా పిల్లల కోసం వినోదం ,విజ్ఞానం , విలువల సమ్మేళనం అని తెలిపారు. చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విద్య ,సృజనాత్మక ,ఆలోచన , సానుకూల , విలువలను అందించేలా ఈ సినిమా రూపొందించబడిందని తెలిపారు. విద్యార్థి దశలోని ఎదురయ్యే రకరకాల భాదలను అదిగమించి ఉన్నత స్థానంకు ఎలా చేరుకోవాలో తెలిపే చిత్రమని ప్రతి విద్యార్థికి ఒక పేరణగా ఉంటుందని తెలిపారు. ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు చూపించే విదంగారూపొందించిన చిత్రం కావున మండలంలో గల ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల హెచ్ ఎం ,టీచర్స్ ,విద్యార్థులను తీసుకొని వచ్చి సినిమాను చూపించాలని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు.

## బేతని సంరక్షణకు అవార్డు..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధిలోని మగ్దుంపూర్ గ్రామంలో గల బేతని సంరక్షణకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా అవార్డు లభించింది. ఆశాద్వీపం ప్రాజెక్టు ద్వారా గత ఆరు సంవత్సరాలుగా మెదక్ జిల్లాలోని 8 మండలాలల్లో శివ్వంపేట, వెల్దుర్తి, శంకరంపేట, నార్సింగి, చేగుంట, మాసాయిపేట, తూప్రాన్, మనోహరాబాద్ మండలాలలోని హెచ్ఐవీతో బాధపడుతున్న భర్త లేని నిరుపేద మహిళల చేరదీసి వారిలో మనోధైర్యం నింపి ప్రతినెలా పోషకాహారం అందిస్తూ వారి పిల్లలు చదువుకు అవసరమయ్యే సపోర్టు అందిస్తూ వారి జీవితకాలం పొడిగించుకునేందుకు సహాయపడుతున్నందుకు గాను డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వారికి అవార్డు అందజేయడం జరిగింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయిరాం గారి ద్వారా సంస్థ తరుపున కోఆర్డినేటర్ కె.వీరబాబుకు అవార్డు అందజేయడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/కన్నాయి-గూడెం:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని గుర్రేవుల గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల సంస్థ కొనుగోలు కేంద్రాన్ని మాక్స్(ఎంఏసిఎస్) ఆధ్వర్యంలో కన్నాయిగూడెం తహసీల్దారు సయ్యద్ సర్వర్ పాషా, మండల వ్యవసాయాధికారి ముంజా మహేష్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కళ్యాణి, ఆర్ఐ గణేష్, చిట్టం శ్రీనివాస్, కొనుగోలు సెంటర్ ఇన్‌చార్జి పూజారి వెంకటేష్, రైతులు పూజారి నరేష్, మంగళారపు సత్యం, సంతోష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బగట్టు చెరువులో గుర్తు తెలియని మృత దేహం

**ప్రజాపక్షం / భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని జవహర్ కాలనీలోని బొబ్బగట్టు చెరువులో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు.మంగళ వారం ఉదయం 8 గంటలకు బొబ్బగట్టు చెరువులో గుర్తు తెలియన మృత దేహం తేలినట్లు మున్సిపల్ వార్డు ఆఫీసర్ గుండు ప్రశాంత్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వెంటనే దర్యాప్తు చేయడం జరుగుతుందని అన్నారు.చెరువులో చేపల వేటకు వెళ్లిన కుంట్ల స్వామి అనే వ్యక్తి మెదట మృత దేహన్ని గమనించి అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు.వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఒడ్డుకు చేర్చారు. మృతుడు నీలం రంగు టిషర్టు నలుపు రంగు ప్యాంట్ కాకి కలర్ సాక్సులు దరించి ఉన్నాడని తెలిపారు. మృత దేహన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించినట్లు తెలిపారు.మృతుడి వివరాలు తెలియవలసిఉందని సిఐ తెలిపారు.మృతుడి గుర్తించుటకోసం ప్రజలు సహకరించాలని,సమాచారం తెలిసిన వారు వెంటనే భూపాలపల్లి పోలీసులకు తెలపాలని ఆయన సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడిగా రమేష్

**ప్రజాపక్షం/గూడూరు;** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గూడూరు మండల అధ్యక్షుడిగా దుబ్బకట్ల రమేష్ ఎన్నికయ్యారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగిన ఈ ఎన్నికల్లో డిట్‌అధ్యక్షుడుగా దుబ్బకట్ల రమేష్ ప్రధాన కార్యదర్శిగా స్వామినాథం ఉపాధ్యక్షుడుగా దేవెందర్ వనజ ఆర్థిక కార్యదర్శిగా ఎస్ ప్రవిణ్ కార్యదర్శిలుగా ఎం రాజు శివకుమార్ నిరంజన్ శ్రీలత సిహెచ్ సుభద్ర ఆడిట్ కన్వీనర్గా రాజు ఎఫ్‌డబ్లూ ఎఫ్ కన్వీనర్ ధనసరి రమేష్‌లను ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్బంగా జిల్లా ఆడిట్ కమిటి మెంబర్ భత్తుల శ్రీనువాస్ ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు.పిఆర్సి నివేధికను త్వరగా తెప్పించుకోని అమలు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు బిక్షపతి ఉపాధ్యాయులు రాజమౌళి రమేష్ కోటిలింగం సమ్మయ్య అరుణ పద్మ యమున సునిత పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/తొర్రూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా సత్తా చాటాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా బిఆర్‌ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతోంది. మంగళవారం మండలంలోని మాటేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వంద మందికిపైగా కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న నాగబోయిన సునీల్ యాదవ్, గ్రామ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహంకాళ పుష్ప నాదం, మహంకాళ రమేశ్, శివరాత్రి అక్కయ్య, చిన్నబోయిన పరశురాములు, బొల్లం పరశురాములు, గార సుదర్శన్, నాగ బోయిన సంపత్, సతీశ్, వెంకన్న, కుమార్, ఉపేందర్, సుధా కర్, సాయిలు, మల్లయ్య, అజయ్, ఉమేశ్, శేఖర్‌తో పాటు పలువురు బిఆర్‌ఎస్ పార్టీ కండువాలను కప్పుకున్నారు.



తొర్రూరు పట్టణ కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాటేడు గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి దీకొండ కవితా బిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు సర్వేలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ముద్దం సునీత వీరారెడ్డి, కంఠాయపాలెం గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రాగి సంగీత జగదీశ్వరాచారి, ఖానాపురం గ్రామ బీఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాచర్ల వెంకన్నలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలోబిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్‌పిటిసిమంగళపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్‌కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్ లండ్‌బి శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ ప్రణాళిక శాఖల అధికారులతో రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రతీ గ్రామ మండల ప్రధాన రహదారుల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.పనుల్లో ఆలస్యం జరిగితే కారణాలు వివరించాలని అధికారులను ఆదేశించారు.నాణ్యతలో రాజీపడొద్దని క్వాలిటీ కంట్రోల్ ద్వారా పరిశీలించాలని అన్నారు.మేడారం జాతర దృష్టిలో ఉంచుకుని జాతరకు పనుసంధానం చేసే రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఎవరైనా కాంట్రాక్టర్ పనుల విషయంలో అలసత్వం వహిస్తే వా రిని తొలగించి మరో కాంట్రాక్టర్‌తో పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఆర్అండ్‌బితో పాటు ఇతర ఇంజినీరింగ్ శాఖలతో మరో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు .జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా ప్రణాళికేతర డిఎంఎఫ్‌టి,ఎస్టి ఎస్డిఎఫ్,ఎస్సి ఎస్డి ఎఫ్,ఆర్డిఎఫ్ బిల్డింగ్స్ సిఆర్ఐఎఫ్ ఎల్‌డబ్ల్యూ ద్వారా 578.74 కోట్లతో 38 పనులను చేపట్టామని విటిలో 7 పనులు పూర్తికాగా,16 పనులు పురోగతిలో ఉన్నాయని,15 పనులు ప్రారంభం కాలేదని అన్నారు.ఈ సమివేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఆర్అండ్‌బి ఈఈ రమేష్,సిపిఓబాబు రావు,డిఈ,ఏఈలు పాల్గొన్నారు.

# మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**దేశంలో అధికారంలో ఉన్న మతతత్వ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని నేటి యువతకు సూర్ణపు సోమయ్య పిలుపునిచ్చారు. బుధవారం 29వ వార్డులోని గుమ్ముడురులో సిపిఎం 2 శాఖ సమావేశం సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు దైవ సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని మత ఘర్షణకు గురిచేస్తూ పేద ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందన్నారు, దేశంలో అధికారంలోకి వస్తే సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎవరికి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుంది అన్నారు, భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటుపరంజిస్తూ ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారనీ, దేశంలో ఆపరేషన్ కాగార్ పేరుతో అనేకమంది కమ్యూనిస్టులను ఎన్కౌంటర్ చేస్తున్నారన్నారని, సుప్రీంకోర్టు జస్టిస్ పై జరిగిన దాడులు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పేదల పక్షాన నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో శాఖ నిర్మాణ బాధ్యులు చీపిరి యాకయ్య, సిపిఎం శాఖ కార్యదర్శి మట్టే నరేష్, సిపిఎం పార్టీ సభ్యులు, పడిశాల కుమారు,మట్టే శేఖర్, సిపిఎం సీనియర్ సభ్యులు శాగంటి ముత్తయ్య, శాగంటి జమున, మట్టే రేణుక, చింతల వసంత, జినక సుమలత, ఏల్పుల కోటమ్మ, ఏర్పుల రమ, ఏర్పుల మధు, రొయ్యల సంపత్, మంద శివ, జిలక చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పిని కలిసిన గట్టమ్మ ప్రధాన పూజారులు

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రామ్నాథ్ కేకన్‌ను ములుగు గట్టమ్మ ఆలయ ప్రధాన పూజారులు, నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్ద మహా గిరిజన జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సాంప్రదాయం ప్రకారం గట్టమ్మ మహాజాతర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జాతర సమయంలో గట్టమ్మ ఎదురుపిల్ల పండగను అంగరంగ వైభవంగా ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సాంప్రదాయంలో ప్రకారం నిర్వహిస్తామని దానికి సంబంధించిన సమాచారాన్ని ములుగు జిల్లా ఎస్‌పిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సదయ్య, ఆకుల మొగిలి, కొత్త లక్ష్మయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల రఘు, కొత్త రవి, అరిగెల రవి, చిర్రా రాజేందర్, కొత్త రాజ్ కుమార్, చిర్రా మహేందర్, కొత్త నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఒసి 2 రైతులకు నష్టపరిహారం అందించాలి

## జిఎంకు వినతి పత్రాన్ని అందించిన భూనిర్వాసితులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి;**భూపాలపల్లి ఏరియాలో ఒసి 2 భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఓపెన్‌కాస్ట్ 2 భూ నిర్వాసితులు ఆకుదారువాడ,ఫకీర్‌గడ్డ,హనుమాన్ నగర్,మదీనా కాలనీలకు చెందిన రైతులు సిం గరేణి జిఎంకు వినతిపత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలు డేంజర్ పరిధిలో ఉన్నాయని తమ కాలనీ వాసులకు నష్టపరిహారం చెల్లించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేసారు.గత తొమ్మిది సంవత్సరాల నుండి సింగరేణి యాజమాన్యం చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో ఈ నెల 29వ తారీకు రోజున ఓపెన్‌కాస్ట్ 2ను ముట్టడించడం జరిగిందని ఈ సందర్భంగా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ఈ వారం రోజులు సింగరేణి సిఎండి బలరాం నాయక్‌తో చర్చించి తమ సమస్యకు పరిశ్కారం చూపుతానని చెప్పడంతో వెనుదిరిగిన కాలనీవాసులు ఇట్టి విషయమై స్థానిక జిఎం కార్యాలయంలో వినతి పత్రాని అందజేసారు.తమకు నష్టపరిహారాన్ని చెల్లించకుంటే తమ సమస్యకు పరిశ్కారం చూపించకపోతే ఓపెన్‌కాస్ట్ 2ప్రాజెక్టును నిరవధికగా బందు చేస్తామని భూ నిర్వాసితులు హెచ్చరించారు.భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర రమేష్,బుర్ర అనీల్ గౌడ్, బుర్ర రాజయ్య గౌడ్,ఆముదాల రమేష్, బుర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# కవులకు,కళాకారులకు నిలయం ఓరుగల్లు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**కవులకు,కళాకారులకు ఉమ్మడి వరంగల్ జిల్లా నిలయం అని అన్నారు డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రచయితల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా పౌరసంబంధాల కార్యాలయంలో ప్రపంచ మూడవ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. జనవరి 2026, మూడో తేదీ నుండి 5వ తేదీ వరకు గుంటూరు జిల్లా అమరావతి కేంద్రంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నట్లు ఈ సభలకు మహబూబాబాద్ జిల్లా నుండి సుమారు 150 మంది కవులు కళాకారులు వెళ్లడం గొప్ప విషయం అని తెలిపారు. క్షేత్రస్థాయిలో అంతరించిపోతున్న కలలకు జీవం పోయడం కళాకారులను కవులను ఆదరించడం చాలా గొప్ప విషయమని మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ నలుమూలల చాటి చెప్పే ప్రతి ఒక్క కళాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రచయితల సంఘం అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమరావతిలో జరిగే 3,వ ప్రపంచ తెలుగు మహాసభలకు జిల్లాలోని ఆహ్వానం అందిన రచయితలు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రచయితలు, కళాకారులు మహబూబాబాద్ జిల్లా రచయితల వేదిక అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ, బాణాల వీరయ్య, నాల్లం శ్రీనివాస్, దైద ఉషారాణి, ఆరింపుల అనురాధ, మిట్టగడుపుల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# పిన్నింటి మధుసూదన్‌రెడ్డి బిఆర్‌ఎస్ మచ్చాపూర్ సర్పంచ్ అభ్యర్థి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ఈ రోజు మచ్చాపుర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వంగరి ప్రభాకర్ గారి ఆధ్వర్యంటో సర్పంచ్ పై ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులగా ములుగు జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గోవిందరావుపేట బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది సర్పంచ్ అభ్యర్థులుగా రేగురి రవీందర్ రెడ్డి పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఉండగా ముఖ్య కార్యకర్తల అభిప్రాయం మేరకు పిన్నింటి మధుసూదన్ రెడ్డికి రేగురి రవీందర్‌రెడ్డి మద్దతు ఇస్తానని వారికి గెలుపుకు అన్ని వధాలుగా ముందుంటానని ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేగురి రవీందర్ రెడ్డి తెలపడం జరిగింది ఏకగ్రీవంగా బిఆర్‌ఎస్ పార్టీ తరుపున పిన్నింటి మధుసూదన్ రెడ్డిని ఆమోదించడం జరిగింది ఈ రోజు ఈ కార్యక్రమంలో బూరెటి మధు శంకర్ ఓదెల మొందయ్య గుమ్మడి ప్రసాద్ లంకల రమేష్ పున్నం అజయ్ కుమార్ పృథ్వీరాజ్ ఉట్ల మోహన్ దూడపాక రాజేందర్ దాసరి శ్రీనివాస్ వెంగళ సతీష్ శ్రీను గండి రమేష్ నీరుటి సంపత్ సూరణ్ సింగ్ రాపోలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యాపురం ఇక ఏజెన్సీ గ్రామమే

## హైకోర్టు ఆర్డర్ అందించిన అడ్వకేట్ చిక్కుడు ప్రభాకర్

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం ఏజెన్సీ గ్రామమే అని హైకోర్టు ఉత్తర్వులను హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ మంగళవారం తుడుం దెబ్బ నాయకలకు అందించారు.గతంలో గూడూరు మండలం అయోధ్యపురం తదితర గ్రామాలు ఏజెన్సీ గ్రామాలు కావని గిరిజనేతరులు హైకోర్టులో వేసిన పిటీషన్ సవాల్ చేస్తూ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ ఆదివాసి సంఘాల పక్షాన వాదనలు వినిపించారు.నవంబర్ 20 తేదీ నుండి వాదనలు జరుగుతుండగా ఈరోజు అయోధ్యపురం గ్రామం ఏజెన్సీ గ్రామము అని హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ను ఆదివాసి సంఘాలకు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ అందించారు.దీంతో ఆదివాసి సంఘాల తుడుందెబ్బ ఉద్యోగ యువజన సంఘాలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సృష్టిలో ఆదివాసి సమాజం ఎంతో వివక్షతకు గురవుతుందని భూమి పుత్రులుగా మూలవాసులుగా జీవిస్తూ న్యాయాలకు గురై విలువైన భూముల వనరులను అడుగులను కోల్పోతూ వాటిని నమ్ముకుని బ్రతుకుతూ అడవులను రక్షిస్తూ జీవనం వెలదీస్తూ జీవనం సాగిస్తున్న అయాయక ఆదివాసీలపై కొంత మంది గిరిజనేతురులు హైకోర్టులో వేసిన పిటిషన్ జడ్జి కొట్టి వేయడం జరిగిందని అన్నారు.ఈజడ్జిమెంట్తో గిరిజనేతరులకు చెంపపెట్టులాగా మారిందని ఆదివాసి సమాజమంతా ఆదివాసులు పక్షాన వాదనలు వినిపించిన న్యాయవావి ప్రభాకర్ ఆదివాసి సమాజం కృతజ్ఞతలు తెలుపుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు బోల్లి సారయ్య ఈసం మల్లేష్ చాపల శ్రీను నరేష్ అనిల్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నామినేషన్ షురూ

మండలంలోని 32 గ్రామ పంచాయితీలకు గాను మూడో విడుతలో ఈనెల 17న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై 9వ తేదీన బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా వెలుబడనుంది. సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థులు ఏడు సెంటర్లలో నామినేషన్లు వేసేలా ఎన్నికల కమిషన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మనుపహాడ్ గ్రామాల అభ్యర్థులు నామినేషన్ వేయాలి. సింగరాజుపల్లి,సెంటర్లో సింగరాజుపల్లి, నిర్మల, రామరాజుపల్లి, పెద్దమడూర్, నల్లకుంటతండా, చిన్నమడూర్, నామినేషన్ సెంటర్లో చిన్నమదూరు, బంజర, రాంబోజిగూడెం, తదితర గ్రామ పంచాయితీలకు సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేస్తారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ నామినేషన్ల కేంద్రాలలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.